క్లుప్తంగా

మంత్రి నాగార్జున పరామర్శ

భట్టిప్రోలు: వెల్లటూరుకు చెందిన వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకులు డొక్కా రామారావు(68), పెదపులివర్రుకు చెందిన జంపని వెంకటేశ్వరరావు(70) అనారోగ్యంతో మృతి చెందడంతో సోమవారం రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ మేరుగ నాగార్జున, బౌడ చైర్మన్ దేవినేని మల్లికార్జునరావు కలసి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సంతాపం తెలిపారు. వైస్ ఎంపీపీ కొతరపు పిచ్చయ్యశాస్త్రి, వైఎస్సార్ సీపీ నాయకులు వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

రేపు ఆరుద్రోత్సవం

భట్టిప్రోలు: ఆరుద్రోత్సవం (శివ ముక్కోటి) పురస్కరించుకుని భట్టిప్రోలు వాసవి కన్యకా పరమేశ్వరి దేవస్థానంలోని గంగాపార్వతి సమేత నగరేశ్వరరస్వామి ఉత్తర ద్వార దర్శనం బుధవారం జరుగుతుందని దేవస్థాన కమిటీ అధ్యక్షుడు తూనుగుంట్ల సాయిబాబా సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. భట్టిప్రోలులోని మల్లేశ్వరస్వామి, విశలేశ్వర స్వామి, హేమ విశలేశ్వరస్వామి, వెల్లటూరులో అగస్తేశ్వరస్వామి, పెదపులివర్రులో రాజరాజ నరేంద్రస్వామి దేవాలయాలతో పాటు శివాలయాల్లో శివ ముక్కోటి పూజలకు ఏర్పాట్లు చేస్తున్నట్లు దేవస్థానాల కార్యనిర్వాహణాధికారి దీవి వెంకట అప్పలాచార్యులు, నిర్వాహకులు తెలిపారు.

నిత్యావసరాలు అందజేత



వరహాపురం(వేమూరు): మండలంలోని వరహాపురం గ్రామానికి చెందిన యల్లమాటి మరియదాసు రోడ్డు ప్రమాదంలో గాయపడి మంచానికే పరిమితమయ్యాడు. అతని కుటుంబానికి గ్రేస్ ఫౌండేషన్ అధినేత కై తేపల్లి షాలేం రాజు ప్రతి నెలా నిత్యావసర వస్తువులు అందిస్తున్నారు. సోమవారం కూడా సరుకులు అందజేసినట్లు పచ్చిగళ్ల అనిల్ తెలిపారు. పందిపాటి మహేష్, వెలిచర్ల సురేష్ పాల్గొన్నారు.

ఘనంగా క్రిస్మస్ వేడుకలు



బాపట్ల టౌన్: బాపట్ల విద్యానగర్ సాల్వేషన్ ఆర్మీ చర్చిలో క్రిస్మస్ వేడుకలు



ప్రత్యేక ప్రార్థనలో పాల్గొన్న మహిళలు



నిజాంపట్నంలోని ప్రార్థన మందిరంలో ఎంపీ మోపిదేవి



బాపట్ల అర్బన్: సీబీ జెడ్ చర్చిలో ఆశీర్వాదం పొందుతున్న ఎమ్మెల్యే రఘుపతి



రేపల్లె రూరల్: క్రీస్తు సందేశమిస్తున్న బిషప్ డాక్టర్ ఇమ్మానుయేలు రెబ్బా, జాన్‌రెబ్బా



భట్టిప్రోలు ఎఈఎల్‌సీ చర్చిలో క్రీస్తు గీతాలు ఆలపిస్తున్న కోయర్ టీమ్

క్రిస్మస్ పర్వదిన వేడుకలను క్రైస్తవులు సోమవారం ఘనంగా జరుపుకున్నారు. ఏసుక్రీస్తు జన్మదినాన్ని పురస్కరించుకుని అన్ని చర్చిలను శోభాయమానంగా తీర్చిదిద్దారు. చర్చిలలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. క్రీస్తు జన్మదిన వృత్తాంతాన్ని తెలిపే పశువుల పాక, దేవదూతలు, క్రిస్మస్ తాతల బొమ్మలు విశేషంగా ఆకట్టుకున్నాయి. శనివారం రాత్రి క్రైస్తవులు భక్తి గీతాలాపనలు ఆలపిస్తూ క్రిస్మస్ ట్రీను ఊరేగించి క్రీస్తుకు భూమి పైకి ఆహ్వానం పలికారు. –సాక్షి నెట్‌వర్క్



చెరుకుపల్లి: గుళ్లపల్లి ఏఈఎల్‌సీ చర్చిలో క్రీస్తు సందేశమిస్తున్న రత్నమోహన్



కర్లపాలెం: దుప్పట్లు అందజేస్తున్న పాస్టర్ ఓబాధ్య, కాపు సంఘం అధ్యక్షుడు శ్రీనివాసరావు



కొల్లూరు: లూథరన్ చర్చిలో ప్రార్థన చేస్తున్న భక్తులు



వేమూరు: లూథరన్ చర్చిల్లో ప్రార్థనలో భక్తులు



భట్టిప్రోలులో బాల ఏసు, ఇరువైపులా దైవ దూతలు

రేపల్లెలో వైఎస్సార్ సీపీ జెండా రెపరెపలాడాలి

ఎంపీ మోపిదేవి వెంకటరమణారావు



కార్యకర్తలతో మాట్లాడుతున్న ఎంపీ మోపిదేవి వెంకటరమణారావు

నిజాంపట్నం: రానున్న ఎన్నికల్లో రేపల్లె నియోజకవర్గంలో వైఎస్సార్ సీపీ జెండా రెపరెపలాడేలా ప్రతి కార్యకర్త కృషి చేయాలని రాజ్యసభ సభ్యుడు మోపిదేవి వెంకటరమణారావు పేర్కొన్నారు. నిజాంపట్నంలో సోమవారం మండల వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలతో ఆయన సమావేశం నిర్వహించారు. గడిచిన నాలుగున్నర సంవత్సరాలుగా రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో సీఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి నడిపించారన్నారు. రాష్ట్రంలోని సంక్షేమ పథకాలు దేశంలోని పలు రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిచాయని కొనియాడారు. అభివృద్ధి, సంక్షేమ పథకాలను వైఎస్సార్ సీపీ సైనికులు ప్రజల్లోకి తీసుకువెళ్లి.. వివరించాలని సూచించారు. నాయకులు, కార్యకర్తల సమన్వయంతో పని చేసి పార్టీ గెలుపుకు కృషి చేసి, వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మరోసారి ముఖ్యమంత్రిని చేసుకునేందుకు కృషిచేయాలని దిశానిర్దేశం చేశారు. రేపల్లె నియోజకవర్గంలో వైఎస్సార్ సీపీని గెలిపించి, సీఎం వైఎస్ జగన్‌కు బహుమతిగా ఇవ్వాలని ఎంపీ మోపిదేవి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మోపిదేవి విజయ నిర్మల, నాయకులు హరనాథబాబు, డీసీఎంఎస్ చైర్మన్ యార్లగడ్డ భాగ్యలక్ష్మీ మదన్, మాజీ జెడ్పీటీసీ ప్రసాదం వాసుదేవ, సెంట్రల్ బ్యాంక్ డైరెక్టర్ నల్లపాటి రామయ్య, బండారు రామారావు, మరకా శ్రీనివాసరావు, బసవపున్నారావు, వీరంకి ముక్తేశ్వరరావు, మోపిదేవి శ్రీనివాసరావు, కన్నా భూశంకర్, మహ్మద్ నజీర్ అహ్మద్, నాజర్‌ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

రాజన్న ప్రసాదం పంపిణీ

కర్లపాలెం: స్థానిక వైఎస్సార్ కూరగాయల వైఎస్సార్ అభిమాని కొక్కిగడ్డ రామరాజు ఆహార్ దాన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సోమవారం వైఎస్సార్ ప్రసాదం పేరుతో అన్నదానం చేశారు. వైఎస్సార్ సీపీ నాయకులు తాతపూడి మనోహర్ ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. రామరాజు మాట్లాడుతూ కూరగాయల మార్కెట్‌కు వచ్చే ప్రజలకు 19 వారాలుగా సాంబార్ రైస్, పెరుగన్నం పంపిణీ చేస్తున్నామని తెలిపారు.

నేటి నుంచి 'ఆడుదాం ఆంధ్రా' ఆటల పోటీలు

చుండూరు(వేమూరు): ఆడుదాం ఆంధ్రా ఆటల పోటీలు మంగళవారం నుంచి నిర్వహించనున్నట్లు చుండూరు మండల ఎంపీడీవో సుగుణమ్మ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. గ్రామ స్థాయిలో జనవరి 9, మండల స్థాయిలో జనవరి 10 నుంచి 23వ తేదీ, నియోజకవర్గ స్థాయిలో 24 నుంచి 30వ తేదీ వరకు, జిల్లా స్థాయిలో జనవరి 31 నుంచి ఫిబ్రవరి 5 వ తేదీ వరకు ఆటల పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు.

సాహితీ చరిత్రలో లక్ష్మీకాంతమ్మకు స్థానం



బాపట్ల అర్బన్: ఆంధ్ర కవయిత్రుల చరిత్ర గ్రంథస్తం చేసి, తెలుగు సాహిత్య చరిత్రలో డాక్టర్ ఊటుకూరి లక్ష్మీకాంతమ్మ సుస్థిర స్థానం సంపాదించారని ఫోరం ఫర్ బెటర్ బాపట్ల కార్యదర్శి డాక్టర్ పి.సి. సాయిబాబు అన్నారు. లక్ష్మీకాంతమ్మ జయంతి సందర్భంగా సోమవారం టౌన్ హాల్లోని ఆమె విగ్రహానికి నివాళులర్పించారు. సంస్కృతాంధ్ర భాషలలో ధీటైన లక్ష్మీకాంతమ్మ మొత్తం 18 పుస్తకాలు రచించారని చెప్పారు. ప్రచండ వక్తృత్వ ప్రావీణ్యానికి ఆమె సాహితీ రుద్రమ బిరుదును అందుకున్నారని తెలిపారు. కేరళ ప్రభుత్వం ప్రచురించిన ప్రపంచ సాహిత్య చరిత్రలో ఆమె రచనలకు స్థానం దక్కిందని వెల్లడించారు. స్వాతంత్రోద్యమం, ఆంధ్రోద్యమంలోనూ చురుకైన పాత్ర పోషించారని గుర్తు చేశారు. ఆంధ్ర విశ్వవిద్యాలయం నుంచి కళా ప్రపూర్ణ పురస్కారాన్ని అందుకున్నారన్నారు. ఆమె రచనలపై పరిశోధనలు చేసి పలువురు పిహెచ్‌డీ పట్టాలు పొందారన్నారు. ఈ కార్యక్రమంలో ఫోరం సభ్యులు, న్యూస్ పేపర్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

అగ్ని ప్రమాదంలో సామగ్రి దగ్ధం



కొల్లూరు : అగ్ని ప్రమాదంలో గృహంలోని దుస్తులు, సామగ్రీ దగ్ధమైన ఘటన కొల్లూరులో ఆదివారం చోటుచేసుకుంది. బాధితుల కథనం మేరకు.. స్థానిక లాక్ సెంటర్ కనక దుర్గమ్మ ఆలయం వెంబడి నివసిస్తున్న అత్తలూరి అర్జునరావు అరటికాయల వ్యాపారి. అతని రేకుల ఇంటికి ఏర్పాటు చేసిన విద్యుత్తు తీగల నుంచి ఒక్క సారిగా మంటలు మంటలు ఎగసిపడ్డాయి. దీంతో ఇంట్లో ఉన్న కుటుంబ సభ్యులు మంటలను గమనించి బయటకు పరుగులు తీశారు. మంటల తాకిడికి ఇంటిలోని విద్యుత్తు ఉపకరణాలు, దుస్తులు దగ్ధమయ్యాయి. సుమారు రూ. 60 వేలు వరకు నష్టం వాటిల్లినట్లు బాధితులు వాపోయారు.

నేడు మోహన రంగా విగ్రహావిష్కరణ

రేపల్లె రూరల్: పట్టణంలోని ఓల్డ్ టౌన్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన వంగవీటి మోహనరంగావిగ్రహ ఆవిష్కరణ మహోత్సవం మంగళవారం సాయంత్రం 3 గంటలకు నిర్వహించనున్నట్లు వైఎస్సార్ సీపీ పట్టణ కన్వీనర్ గడ్డం రాధాకృష్ణమూర్తి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపీ మోపిదేవి వెంకట రమణారావు ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొననున్నట్లు పేర్కొన్నారు. కౌన్సిలర్‌లు, కో–ఆప్షన్ సభ్యులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొనాలని తెలిపారు.

సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.

వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు

వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు

శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు

అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.

బాపట్ల డివిజన్

95055 07638 (బాపట్ల)

90102 23706 (వేమూరు, రేపల్లె)

Office mail : sakshigntadvt@gmail.com

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా | అస్సెట్ రికవరీ బ్రాంచి (79170), విజయవాడ. 4వ అంతస్తు, ఆంధ్రాబ్యాంక్ బిల్డింగ్, ఆర్ ఆర్ అప్పారావు వీధి, విజయవాడ, ఆంధ్రప్రదేశ్-520001. E-mail: arb.vijayawada@unionbankofindia.bank

ఇ-వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటైజేషన్ మరియు రీ కన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 ప్రకారం పూర్వపు ఆంధ్రాబ్యాంక్ / కార్పొరేషన్ బ్యాంక్ ఇప్పుడు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఇప్పుడు ఈ ఖాతాలు అస్సెట్ రికవరీ బ్రాంచి, విజయవాడకు బదలాయించబడినది. అధీకృత అధికారిగా దిగువ సంతకందారు సదరు చట్టం సంబంధిత రూల్ 8(6) ప్రకారం సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ సాధారణ ప్రజానీకమునకు ముఖ్యంగా ఋణగ్రహీతలకు నోటీసు ఇచ్చి తెలియజేయునది ఏమనగా బ్యాంకు వారు దిగువ పేర్కొన్న బకాయిలను, తదుపరి వడ్డీ, ఛార్జీలు మొ॥నవి తిరిగి రాబట్టుకొనుటకు వారికి హామీగా ఉంచి, స్వాధీనత చేసుకోబడిన స్థిరాస్తులను క్రింద సూచించిన విధముగా ఇ-వేలం ద్వారా బ్యాంకు వారిచే అమ్ముటకు నిర్ణయించడమైనది. దిగువ స్థిరాస్తి అమ్మకం "ఎక్కడ ఏది ఉన్నదో, అది, ఎలా ఉన్నదో అలా మరియు అక్కడ ఏది ఉంటే అది" ప్రాతిపదిన దిగువ పేర్కొనబడిన ఋణగ్రహీతలకు మరియు హామీదారుల నుండి రావలసిన బకాయి మొత్తము కాంట్రాక్ట్యువల్ రేటు ప్రకారం తదుపరి వడ్డీ మరియు ఇతర ఖర్చులతో రాబట్టుకొనేందుకు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, అస్సెట్ రికవరీ బ్రాంచి, విజయవాడ వారిచే ఇ-వేలం అమ్మకం ద్వారా 11.01.2024 న ఆస్తులను విక్రయించేందుకు నిర్ణయించడమైనది. బిడ్లు సమర్పించుటకు ఆఖరు తేదీ, రిజర్వుధర, ధరావత్తు మొత్తము ఈ క్రింది విధముగా ఉన్నవి.

1) ఋణగ్రహీత(లు)/సహ-ఋణదారు(లు)/తనఖాదారు(లు)/హామీదారు(లు): 1) M/s. పరమేశ్వర ఏజెన్సీస్, యజమాని: శ్రీ కంభంపాటి నాగేశ్వరరావు, డి.నెం.17/బి, డోర్ నెం.3-1-163, గొట్టిపాటి కళ్యాణమండపం ఎదురు, 1వ లైను, రాజేంద్రనగర్, గుంటూరు. (ఋణగ్రహీత). 2) తనఖాదారు: శ్రీ కంభంపాటి నాగేశ్వరరావు, డి.నెం.17/బి, డోర్ నెం.3-1-163, గొట్టిపాటి కళ్యాణమండపం ఎదురు, 1వ లైను, రాజేంద్రనగర్, గుంటూరు. (ఋణగ్రహీత). 3) శ్రీమతి కంభంపాటి సుబ్బాయమ్మ (మరణించినారు), భర్త: శ్రీ కంభంపాటి నాగేశ్వరరావు, డి.నెం.17/బి, డోర్ నెం.3-1-163, గొట్టిపాటి కళ్యాణమండపం ఎదురు, 1వ లైను, రాజేంద్రనగర్, గుంటూరు. శ్రీమతి కంభంపాటి సుబ్బాయమ్మ తరపున చట్టబద్ధవారసులు: శ్రీ కంభంపాటి రవిచంద్ర, తండ్రి: శ్రీ కంభంపాటి నాగేశ్వరరావు, ఫ్లాట్ నెం.F2, 1వ అంతస్తు, కృష్ణ రెసిడెన్సీ, 4/1, విద్యానగర్, గుంటూరు. శ్రీమతి కంభంపాటి సుబ్బాయమ్మ తరపున చట్టబద్ధవారసులు: శ్రీ కె.జవహర్‌బాబు, తండ్రి: శ్రీ కంభంపాటి నాగేశ్వరరావు, డి.నెం.17/బి, డోర్ నెం.3-1-163, గొట్టిపాటి కళ్యాణమండపం ఎదురు, 1వ లైను, రాజేంద్రనగర్, గుంటూరు. శ్రీమతి కంభంపాటి సుబ్బాయమ్మ తరపున చట్టబద్ధవారసులు: శ్రీమతి యస్.బిందు, తండ్రి: శ్రీ కంభంపాటి నాగేశ్వరరావు, డి.నెం.17/బి, డోర్ నెం.3-1-163, గొట్టిపాటి కళ్యాణమండపం ఎదురు, 1వ లైను, రాజేంద్రనగర్, గుంటూరు. 4) శ్రీ కంభంపాటి రవిచంద్ర, తండ్రి: శ్రీ కంభంపాటి నాగేశ్వరరావు, ఫ్లాట్ నెం.F2, 1వ అంతస్తు, కృష్ణ రెసిడెన్సీ, 4/1, విద్యానగర్, గుంటూరు. (హామీదారులు).

బకాయిసొమ్ము: 31.03.2021 తేదీనాటికి చెల్లించవలసిన బకాయి రూ.14,64,02,317.51/- (అక్షరాల పద్నాలుగు కోట్ల అరవై నాలుగు లక్షల రెండు వేల మూడు వందల పదిహేడు రూపాయలు మరియు యాభై ఒకటి పైసలు మాత్రమే) + తదుపరి వడ్డీ, వ్యయాలు మరియు ఛార్జీలు.

ఆస్తుల యొక్క వివరములు: 06-07-1990 తేదీగల రిజిస్టర్డ్ విక్రయ దస్తావేజు నెం.4729/1990 ప్రకారము శ్రీ కె.నాగేశ్వరరావు పేరునగల ఆస్తి. గుంటూరు, రాజేంద్రనగర్, 1వ లైను, కొమ్మినేని ఎస్టేట్ ప్రక్కన, గొట్టిపాటి కళ్యాణమండపం ఎదురు, డోర్ నెం.3-1-163, డి.నెం.17/బి నందు 952.00 చ॥గ॥ విస్తీర్ణముగల అర్బన్ రెసిడెన్షియల్ స్థలము మరియు భవనమునకు సంబంధించిన యావత్తు. దీనికి హద్దులు: ఉత్తరం: [illegible]

రిజర్వుధర: రూ.5,60,00,000/- బయానా: రూ.56,00,000/- బిడ్ పెంపుదల: రూ.5,60,000/-

2) [illegible]

రిజర్వుధర: రూ.4,86,00,000/- బయానా: రూ.48,60,000/- బిడ్ పెంపుదల: రూ.4,86,000/-

[illegible]

రిజర్వుధర: రూ.89,00,000/- బయానా: రూ.8,90,000/- బిడ్ పెంపుదల: రూ.89,000/-

3) [illegible]

రిజర్వుధర: రూ.14,40,000/- బయానా: రూ.1,44,000/- బిడ్ పెంపుదల: రూ.14,500/-

4) [illegible]

రిజర్వుధర: రూ.1,79,18,000/- బయానా: రూ.17,91,800/- బిడ్ పెంపుదల: రూ.1,80,000/-

5) [illegible]

రిజర్వుధర: రూ.27,27,000/- బయానా: రూ.2,72,700/- బిడ్ పెంపుదల: రూ.27,270/-

6) ఋణగ్రహీత(లు)/సహ-ఋణదారు(లు)/తనఖాదారు(లు)/హామీదారు(లు): మెస్సర్స్ సిద్ధిఖ్ ఐరన్ ఎంటర్‌ప్రైజెస్, యజమాని: శ్రీ షేక్ సిద్ధిఖ్, ... గుంటూరు-522001. ... బకాయిసొమ్ము: 09-04-2021 తేదీనాటికి చెల్లించవలసిన బకాయి రూ.30,27,117.88/- (అక్షరాల ముప్పై లక్షల ఇరవై ఏడు వేల నూట పదిహేడు రూపాయలు మరియు ఎనభై ఎనిమిది పైసలు మాత్రమే) + తదుపరి వడ్డీ, వ్యయాలు మరియు ఛార్జీలు. [illegible]

రిజర్వుధర: రూ.34,66,000/- బయానా: రూ.3,46,600/- బిడ్ పెంపుదల: రూ.34,660/-

7) [illegible]

రిజర్వుధర: రూ.13,50,000/- బయానా: రూ.1,35,000/- బిడ్ పెంపుదల: రూ.13,500/-

[illegible]

రిజర్వుధర: రూ.13,50,000/- బయానా: రూ.1,35,000/- బిడ్ పెంపుదల: రూ.13,500/-

8) [illegible]

రిజర్వుధర: రూ.24,12,000/- బయానా: రూ.2,41,200/- బిడ్ పెంపుదల: రూ.24,120/-

9) [illegible]

రిజర్వుధర: రూ.5,18,59,000/- బయానా: రూ.51,85,900/- బిడ్ పెంపుదల: రూ.5,19,000/-

[illegible]

రిజర్వుధర: రూ.57,02,000/- బయానా: రూ.5,70,200/- బిడ్ పెంపుదల: రూ.58,000/-

[illegible]

రిజర్వుధర: రూ.49,50,000/- బయానా: రూ.4,95,000/- బిడ్ పెంపుదల: రూ.50,000/-

వేలం అమ్మకం యొక్క వివరణాత్మక నిబంధనలు మరియు షరతుల కోసం https://www.ibapi.in మరియు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వెబ్‌సైట్ : www.unionbankofindia.co.in నందు చూడగలరు. అధీకృత అధికారి/చీఫ్ మేనేజర్ గారికి తెలిసిన సమాచారము ప్రకారం స్థిరాస్తిపై ఎటువంటి ఎన్‌కంబ్రెన్స్ లేదు, ఆసక్తిగల బిడ్డర్లు ఆస్తి పరిశీలన కోసం మెయిల్ ఐడి: arb.vijayawada@unionbankofindia.bank లలో సంప్రదించవచ్చు.

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్ 2002 లోని రూలు 8(6)/ రూలు 9(1) అనుసరించి చట్టబద్ధమైన 15 రోజుల అమ్మకం నోటీసు చెల్లించవలసిన బకాయిలను పూర్తిగా చెల్లించని సందర్భంలో పైన తెలిపిన తేదీన ఈ-వేలం అమ్మకం నిర్వహణ గురించి సదరు ఋణం తీసుకున్న ఋణగ్రహీత / వసూలుబాధ్యతగల వారికి సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని 8(6) రూలు 9(1) క్రింద దీనిని నోటీసుగా పరిగణించవలెను.

తేది : 21-12-2023
ప్రదేశము : విజయవాడ

సం/- అధీకృత అధికారి, అస్సెట్ రికవరీ బ్రాంచి, విజయవాడ, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా